జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 19-8-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 430 పేజీలు: 4 వెల : రూ.7

# చినుకు.. వణుకు!







* జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు..
* ఉప్పొంగిన నాగావళి, వంశధార
* ముంచెత్తిన సిక్కోలు
* లోతట్టు ప్రాంతాలు జలమయం
* గొట్టాబ్యారేజీ గేట్లు ఎత్తివేత
* పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు
* రెవెన్యూ డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూం
* కలెక్టర్‌తో కేంద్రమంత్రి సమీక్ష

**శ్రీకాకుళం, ఆగస్టు 18 (వార్త):** అల్పపీడన ప్రభావం వల్ల గత రెండు రోజులుగా జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. నాగావళి, వంశధార, మహేంద్రతనయ, బహుదా నదులు ఉప్పొంగాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ప్రధాన రహదారులు నీటమునిగాయి. నాగావళి, పంట పొలాలను నీరు ముంచెత్తింది. గొట్టా బ్యారేజీ 12 గేట్లను అధికారులు ఎత్తివేశారు. మళ్లీ భారీ వర్షం పడే అవకాశం ఉన్నందున మంగళవారం కూడా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సెలవు ప్రకటించారు. రెవెన్యూ డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేశారు. జిల్లాలో కురుస్తున్న వర్షాలపై కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో ఫోన్‌లో సమీక్షించారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని ఆదేశించారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా చూడాలని సూచించారు. అధికారులు నిర్లక్ష్యం చేయకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు.



## కొట్టుకుపోయిన బోట్లు, వలలు

**మందస:** భారీ వర్షాలకు తీర ప్రాంతంలోని మత్స్యకారులు భయాభ్రాంతులకు గురవుతున్నారు. ఎడతెరిపిలేని వర్షాలకు మత్స్యకారులు నష్టానికి గురవుతున్నారు. మందస, వజ్రపుకొత్తూరు, సోంపేట తీర ప్రాంతాల్లో సముద్రంలో అలలు ఉధృతంగా ఎగసిపడుతున్నాయి. వర్షం కురుస్తుండడంతో సముద్రంలోకి వర్షపునీరు కలుస్తుంది. ఈ ఉధృతికి సముద్రం అలలు ఎక్కువ కావడంతో బోట్లు, తెప్పలు, వలలు, ఇతర సామగ్రి సముద్రంలోకి కొట్టుకుపోయాయి. కళ్లదుటే నీటిలో కొట్టుకు పోతున్న బోట్లు, వలలను రక్షించుకోలేక మత్స్యకారులు కన్నీటి పర్యవంతమయ్యాయి. దున్నవూరు పంచాయతీలో తీరం వెంబడి వంక కామేసు, కొమర వెంకటరావు, వంక నేతాజీ, సూరాడ అప్పారావు తదితరులకు చెందిన పడవలు కొట్టుకుపోయాయి. అయితే, అతి కష్టమ్మీద పడవలను మత్స్యకారులంతా ఏకమై బయటకు తీసుకువచ్చినప్పటికీ, కొన్ని వలలు, ఇతర సామాగ్రి మాత్రం రక్షించుకోలేకపోయారు. బోట్లు, తెప్పలు మరమ్మతులకు గురికావడంతో నష్టపోయామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి, ఆదుకోవాలని వారు కోరుతున్నారు. ఇదిలా ఉండగా, భారీ వర్షాలకు వరద నీరు పోటెత్తడంతో తీర ప్రాంతం కోతకు గురవుతోందని మత్స్యకారులు చెప్పారు.



# కూటమి ప్రభుత్వం.. రైతు దగా ప్రభుత్వం

* ఉచిత పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలి
* వంశధార కాలువ నీరు టెక్కలి నియోజకవర్గానికి అందేలా చూడండి
* వైసీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్
* టెక్కలిలో పార్టీ శ్రేణులు, రైతులతో భారీ ర్యాలీ
* అడ్డుకున్న పోలీసులు
* రోడ్డుపై బైఠాయించిన వైసీపీ శ్రేణులు



**టెక్కలి, ఆగస్టు 18 (వార్త):** కూటమి ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని వైసీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్ అన్నారు. వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గం ఇంచార్జ్ పేరాడ తిలక్ ఆధ్వర్యంలో సోమవారం టెక్కలిలో భారీ ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. టెక్కలి అంబేద్కర్ జంక్షన్ నుంచి నిర్వహించిన ఈ ర్యాలీ పంచాయతీ కార్యాలయం సమీపంలో రహదారిపై రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బైఠాయించారు. అనంతరం వందలాదిమంది ర్యాలీగా వెళ్లి టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తికి రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ ఉచిత పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలని, వంశధార కాలువ ద్వారా టెక్కలి నియోజకవర్గంలోని కాలువ శివారు ప్రాంతాలకు సాగునీరు అందించాలని, ఎరువులను తక్షణమే రైతులకు అందజేయాలని కోరుతూ ఎరువుల వ్యాపారులు ఎరువులను బ్లాక్ మార్కెట్లో తరలిస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. అయితే ర్యాలీని నిర్వహించవద్దని ర్యాలీకి అనుమతులు లేవని అంటూ టెక్కలి ఎస్ఐ పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని కార్యకర్తలను తరలించేందుకు వాహనాలను సిద్ధం చేశారు. అంబేద్కర్ జంక్షన్ వద్దకు తిలక్ చేరుకోగా ర్యాలీను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా కార్యకర్తలు పోలీసుల మధ్య వివాదం చోటు చేసుకుంది. అనంతరం కార్యకర్తలంతా మూకుమ్మడిగా ర్యాలీకి బయలుదేరారు. పంచాయతీ కార్యాలయం సమీపంలోని రహదారిపై కొద్దిసేపు బైఠాయించి రైతు సమస్యల పరిష్కరించాలని నినాదాలు చేశారు. పోలీసులు కలుగ చేసుకోవడంతో అక్కడి నుంచి లేచి ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లారు. పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కేజీబీవీ ప్రిన్సిపాల్ ఆత్మహత్యాయత్నం



**శ్రీకాకుళం క్రైం, ఆగస్టు 18 (వార్త):** పొందూరు మండలం లోలుగు కేజీబీవీ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన ఆర్. సౌమ్యారాణి సోమవారం తిలక్‌నగర్‌లోని తన నివాసంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కొన్ని రకాల మాత్రలు అధిక మోతాదులో తీసుకోవడంతో అపస్మారక స్థితిలోకి జారుకున్నారు. వైద్యం నిమిత్తం రిమ్స్ ఆసుపత్రిలో చేర్చారు. ఆమదాలవలస వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్, దళిత సంఘ నాయకులు రిమ్స్‌కు వెళ్లి ఆమె పరామర్శించారు. సామాజిక మాధ్యమాల్లో ఎమ్మెల్యే కూన రవికుమార్ అనుచరులు తనపై చేస్తున్న అసత్య ప్రచారాలు తట్టుకోలేక ఆత్మహత్యాయత్నం చేసుకున్నట్లు వివరించారు. ఎమ్మెల్యేపై సీఎం చంద్రబాబు చర్యలు తీసుకోవాలన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## డాక్టర్ స్వరాజ్యలక్ష్మికి సన్మానం

**మందస, ఆగస్టు 18(వార్త):** ఉత్తమ సేవలందిస్తున్న హరిపురం సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ కణితి స్వరాజ్యలక్ష్మికి ఘన సన్మానం చేశారు. గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ అధినేత కొర్ల కన్నారావు ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసి, స్వరాజ్యాలక్ష్మిని గౌరవించారు. మూడు సంవత్సరాలుగా గైనకాలజిస్ట్‌గా ఆమె సేవలదిస్తున్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కొంచాడ సురేష్ కుమార్, మధుబాబు, మోహనరావు, తిరుపతిరావు, హాస్పిటల్ వైద్యులు, నర్సింగ్ స్టాఫ్, సిబ్బంది పాల్గొన్నారు.



# అధికారుల తీరుపై దళిత ప్రజా సంఘాల ఆగ్రహం

**-పట్టులోగాం విద్యార్థులను దూషించిన టీచర్స్‌ను సస్పెండ్ చేయాలి**

**-డీడీ, ఏటీడబ్ల్యూఓ దర్యాప్తు నివేదిక తక్షణమే బహిర్గతం చేయాలి**

**-25న మందస ఏటీడబ్ల్యూఓ కార్యాలయం ఎదుట నిరసన**

**-దళిత ప్రజా సంఘాల నాయకులు**



**మందస, ఆగస్టు 18(వార్త):** పట్టులోగాం గిరిజన ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో జరిగిన వివాదాలపై అధికారుల తీరుపై దళిత ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మందస పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో దళిత ప్రజా సంఘాల సమావేశం జరిగింది. మందస ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి మోహనరావు, సంక కాళిదాసు, డీటీఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కోత ధర్మారావు, కులానిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిస్క కృష్ణయ్య మాట్లాడుతూ మందస మండలంలోని పట్టులోగాం గిరిజన ఆశ్రమ బాలికొన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్ రాజేశ్వరి పైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గిరిజన సంఘాలు, విద్యార్థి సంఘాలు ఎలాంటి పిర్యాదులు చేయకపోయినా ఆమెపై చర్యలు తీసుకుని బుడంబో ఆశ్రమ పాఠశాలకు డెప్యూటేషన్ వేయడాన్ని ఖండించారు. విద్యార్థులను 'కొండోళ్ళని, మీ తండ్రులుకు ముగ్గురు పెళ్లాలు ఉంటారని, మీ అమ్మలకు ఎందరో మొగుళ్లు ఉంటారని' దూషించిన ఉపాధ్యాయినిలపై చర్యలు తీసుకోవాలని ఉద్యమిస్తే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిజాయితీ గా పనిచేసిన రాజేశ్వరిపై చర్యలు తీసుకున్న ఐటీడీఏ పీఓ, డీడీ ఆదివాసీ విద్యార్థులు, తల్లిదండ్రులు వ్యతిరేకంగా వ్యవహరించిన ఆదివాసీ వ్యతిరేకులను అండగా నిలబడ డాన్ని తప్పు పట్టారు. పట్టులోగాం స్కూల్ విద్యార్థులు ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా ప్రవర్తించిన టీచర్స్ తక్షణమే సస్పెండ్ చేయాలని, ఎలాంటి తప్పులు చేయని రాజేశ్వరి టీచర్ ను పట్టులోగాంలోనే కొనసాగించాలని, పట్టులోగాం పాఠశాల ఘర్షణలపై వేసిన డీడీ, ఏటీడబ్ల్యూఓల ఎంక్వయిరీలను తక్షణమే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో సమస్య పరిష్కారం చూపనిచో దశలవారి ఉద్యమంలో భాగంగా ఈ నెల 25న సోమవారం ఉదయం 10గంటలకు మందస ఏటీడబ్ల్యూఓ కార్యాలయం ఎదురుగా జరుగు నిరసన ప్రదర్శనలో విద్యార్థి సంఘాలు, ఆదివాసీ సంఘాలు, దళిత సంఘాలు, ప్రజా సంఘాలు, హక్కుల సంఘాల నేతలతో నిరసన చేస్తామన్నారు. నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. ఆదివాసీ విద్యార్థులు ఆత్మగౌరవాన్ని భంగం కల్గించిన ఉపాధ్యాయినిలను సస్పెండ్ చేసే వరకు ఉద్యమం కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు వై.తులసీదాసు, ఇప్పిలి చంద్రశేఖర్ కె.వరలక్ష్మి, యానాది వాసుదేవు గేదెల సహదేవ్, జానకి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల డిమాండ్లకు ప్రభుత్వం పచ్చజెండా



**మెళియాపుట్టి, ఆగస్టు 18(వార్త):** గత కొంతకాలంగా తమ డిమాండ్లను నెరవేర్చాలని విడత విడతలుగా ఆశా వర్కర్లు వివిధ రూపాలలో వారు చేపట్టే కార్యక్రమాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి సంబంధిత శాఖ ఉన్నతధికారులు వారితో సంప్రదింపుల అనంతరం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆశవర్కర్ల యొక్క న్యాయమైన డిమాండ్లు నెరవేరుస్తామని హామీ ఇచ్చింది. దాంతో సోమవారం నాడు మెళియాపుట్టి మండల కేంద్రంలో పలువురు ఆశాలు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు, పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవింద రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ఆనందోత్సవాలు నిర్వహించుకున్నారు. ఆశా వర్కర్స్ ల వయోపరిమితి 62 కు పెంపు, 180 రోజులు మెటర్నటి లీవ్, 1,50,000 గ్రాట్యూటీ ఈ మూడు ప్రభుత్వం ఇవ్వనున్నట్లు తెలియజేసిందని వారు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశాలు స్వర్ణలత పట్నాయక్, సుజాత, లక్ష్మి, పద్మ, శారదాంబ హేమలత, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌డబ్ల్యూఎస్ ఉద్యోగుల ఆవేదన..!

**-రెండో రోజుకు చేరిన ధర్నా**

**-విధుల్లోకి చేర్చకపోతే ప్రాణాలు త్యాగం చేస్తాం**

**పలాస, ఆగస్టు 18(వార్త):** గ్రామీణ నీటి సరఫరా శాఖ 104 మంది ఉద్యోగులను తొలగించిన ఉద్యోగులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని ఉద్దానం ప్రాజెక్టు జిల్లా అధ్యక్షుడు కె నీలాచలం డిమాండ్ చేశారు ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ తొలగించిన ఉద్యోగులు తమ కుటుంబాలతో కలిసి కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద ధర్నా సోమవారం రెండో రోజుకు చేరుకుంది. 90 కుటుంబాలు రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకు విధుల్లోకి చేర్చకపోతే ప్రాణాలు త్యజించక తప్పదు అని హెచ్చరించారు. తమ కష్టాలు, తమ పిల్లల ఆకలి ఎవరికి పట్టడం లేదని, అధికారులు, ప్రజాప్రతినిధులు వినిపించుకోరని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నపిల్లలు పాలు లేక అలమటిస్తున్నారు. గత 27 ఏళ్ళుగా ఉద్దానం మంచినీటి ప్రాజెక్ట్ లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నాను అన్యాయంగా తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవితాలు చీకటిలో నెట్టివేస్తూ ప్రభుత్వం మౌనం వహిస్తోందని ఉద్యోగులు తీవ్రంగా మండిపడ్డారు. ఇక ఆత్మహత్యలే మాకు శరణమని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మెగా ప్రాజెక్ట్ లో విలీనం చేసిన తర్వాత మమ్మల్ని ఉద్యోగం నుంచి తొలగించారని, తక్షణమే ఉద్యోగాలు ఇప్పించాలని, నిధులు మంజూరు చేసి తమను కాపాడాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని ఉద్యోగులు హెచ్చరించారు. ఉద్యోగులకు న్యాయం చేయకపోతే ధర్నా కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో ప్రాజెక్టు ఉద్యోగులు జోగారావు, రాజా చంద్రశేఖర్, హేమ సుందర్, నీలాచలం, వైకుంఠరావు, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.






## పశువులకు ముద్ద చర్మ వ్యాధి టీకాలు

**జలుమూరు, ఆగస్టు 18(వార్త):** జలుమూరు మండలం తిమడం గ్రామం లో పశువులకి టీకాలు. సురవరం పశువైద్య సిబ్బంది ఆధ్వర్యంలో 200 పశువులకి ముద్ద చర్మ వ్యాధి టీకాలు వెయ్యడం జరిగింది పశువైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమములో ఎం.వి.ఫెడారిక్ మరియు కె.చందరశేఖరావు ఇతర సిబ్బంది పాల్గున్నారు.

## శిథిలావస్థలో శ్రీముఖలింగం వాటర్‌ట్యాంక్



**జలుమూరు, ఆగస్టు 18(వార్త):** జలుమూరు మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీముఖలింగంలో రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన తాగునీరు వాటర్ ట్యాంక్ ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. ఇది ఏ రోజు నేల కూలిపోతుందోనని స్థానికులు వాపోతున్నారు. అనేకమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

## షిరీడీసాయి ప్రతిష్టా మహోత్సవంలో దాసు



**పోలాకి, ఆగస్టు 18(వార్త):** పోలాకి మండలం కంబాల వాని పేట గ్రామంలో ఆదివారం జరిగిన షిరిడి సాయి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అధ్యక్షులు మెండ దాసునాయుడు పాల్గొన్నారు. గ్రామస్తులు ఆయనకు స్వాగతం పలికి ఆలయం వద్దకు తీసుకువెళ్లారు. ఆయన పూజలు జరిపారు.

## జర్నలిస్టుల సంక్షేమం ఏపీయూడబ్ల్యూజేతోనే సాధ్యం

**నరసన్నపేట, ఆగస్టు 18(వార్త):** దేశంలోని జర్నలిస్టుల సంక్షేమం, భద్రత ఏపీయూడబ్ల్యూజే తోనే సాధ్యమని నరసన్నపేట ప్రెస్ క్లబ్, అధ్యక్షులు, టీ.వీ. చంద్రమోహన్ దేవ్ అన్నారు. ఆదివారం ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నరసన్నపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న వృద్ధాశ్రమానికి వెళ్లి, వృద్ధులకు, నరసన్నపేట పట్టణములో కాబ్లర్లకు జర్నలిస్టులు పళ్ళు పంపిణీ చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, దేవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట ప్రెస్ క్లబ్, ప్రతినిధులు, వట్టి తాతాజీ, తండాసి కిరణ్ కుమార్, వారణాసి బుజ్జి, కమల మురళి, గోదావరి శర్మ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## కిల్లోయిలో వినాయకచవితికి శుభరాట

**మందస, ఆగస్టు 18(వార్త):** వినాయకచవితి ఉత్సవాలకు గ్రామాలు సిద్ధమవుతున్నాయి. శుభం రాటలు కూడా వేస్తున్నారు. మందస మండలంలోని కిల్లోయిలో సోమవారం గణేశుని ఉత్సవాలకు శుభంరాట వేశారు. శ్రీకిల్లమ్మతల్లి గ్రామ దేవత ఆశీస్సులతో శ్రీవరసిద్ధి వినాయకుని నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి శుభరాట వేసినట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నాగేశ్వర జయరాం, రాజాన గిరిబాబు, గౌడ తిరుపతి, మూలి కురేష్, లింగరాజు, మజ్జి సురేష్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వాసుపత్రికి జయశంకర్ వితరణ

**పలాస, ఆగస్టు 18(వార్త):** పలాస ప్రభుత్వ ఆసుపత్రికి రిటైర్డ్ టీచర్ జయశంకర్ మాస్టర్ నిరుపేద పేషెంట్లకు ఉపయోగపడుతుందని ఒక వీల్ చైర్ ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ దడియాల నరసింహకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా జయశంకర్ మాస్టర్ మాట్లాడుతూ రోగులకు వీల్ చైర్ ఉపయోగపడుతుందని భావించి తన సొంత నిధులతో ఏర్పాటు చేసానని చెప్పారు. సందర్భంగా ఆసుపత్రి డైరెక్టర్ జయశంకర్ మాస్టర్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, దాతలు ఎవరైనా ముందుకొచ్చి రోగుల కోసం పలు సౌకర్యాలు కల్పిస్తారని కోరారు. వైద్యులు రోగులకు సహృదయంతో వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు.హాస్పిటల్ కి రెండు స్ట్రెక్చర్స్, ఇంకో రెండు వీల్ చైర్ లు అవసరం ఉన్నదని దాతలు ఎవరైనా ముందుకు వచ్చి అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన పీఏసీఎస్ చైర్మన్లు



**జి.సిగడాం, ఆగస్టు 18(వార్త):** మండలంలో గల రెండు పీఏసీఎస్ పరిదిలో గల పాలకమండళ్ల చైర్మన్లు సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియమించిన పాలకమండళ్ల చైర్మన్లతో పాటు డైరెక్టర్లు బాధ్యతలు చేపట్టారు. జి.సిగడాం పీఏసీఎస్ చైర్మన్ గా నియమితులైన మెట్టవలస గ్రామానికి చెందిన బెవర జగన్నాధరావుతో పాటు డైరెక్టర్లుగా నియమించబడ్డ నాగులవలస గ్రామనికి చెందిన విశ్రాంత ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు పడాల అప్పన్న మాష్టారు. విక్రం కామేశ్వరరావు, బాతువ పీఏసీఎస్ చైర్మన్ గా నియమితులైన గెడ్డంచరాం గ్రామానికి చెందిన నక్క మురళీధరరావు కూడా పదవీ బాధ్యతలు చేపట్టారు. వీరు పీఏసీఎస్ రికార్డులలో సంతకాలు చేశారు. కార్యక్రమంలో మండల కూటమి అధ్యక్షులు కుమరాపు రవికుమార్, పైల విష్ను మూర్తి, మీసాల రవికుమార్, సీనియర్ నాయకులు బాలబొమ్మ వెంకటేశ్వరరావు, టంకాల మౌళీశ్వరావు, కామోజల సీతారాం, కుదిరెళ్ల బుజ్జి, సిగటాపు గోవిందరావు, దాసు,గోళ్లాజీ, బంగారినాయుడు, కూనుబిల్లి కూర్మారావు. సర్పంచ్లు మహాదాశ్యం చిన్నారావు, బోగాది అప్పలనాయుడు, వెంకటరావు మాష్టారు, పీఏసీఎస్ సీఈవోలు ఆబోతుల పాపినాయుడు, బి లక్ష్మణరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి
## కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం



**జి.సిగడాం, ఆగస్టు 18(వార్త):** రాష్ట్ర సంక్షేమం,అభివృద్ధి,కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి తాళాబత్తుల పైడిరాజు అన్నారు..సోమవారం మండల కేంద్రంలో పైడిరాజు విలేఖర్లు తో ఈసమావేశంలో మాట్లాడుతూ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే నడుకుడిటి ఈశ్వరరావు, ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ విశ్వక్సేన్ లతోనే నియోజకవర్గం అబివృద్ధి చెందుతుందన్నారు.2024 ఎన్నికల్లో 'ప్రజలు గెలవాలి- రాష్ట్రం నిలవాలి' అనే ఎన్డీయే నినాదాన్ని ప్రజలు నమ్మి చారిత్రాత్మకమైన తీర్పునిచ్చారు. నిశబ్ద విప్లవాన్ని సృష్టించారని ఆయన తెలిపారు.

సూపర్ సిక్స్ పథకాలను హిట్ చేస్తు వస్తున్నాం

ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సంక్షేమ సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్క సంక్షేమ పథకాన్ని నేరవేరుస్తుందని చెప్పారు.పేదల సేవ' కార్యక్రమంలో 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇంటివద్దే పంపిణీ చేస్తూ సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థాన్ని తెలిపిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ,దీపం పథకం కింద ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్లు.స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డలకు 'స్త్రీ శక్తి' పేరుతో ఉచిత ప్రయాణ పథకాన్ని కూడా కూటమి ప్రభుత్వం నేరవేర్చిందన్నారు.16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహిందని తోందర్లోనే నియామకాలు పూర్తి ప్రభుత్వం చెపట్టన్నదని తెలిపారు.ఎడాది 5 నెలల కాలంలో గ్రామాల్లో సీసీ రోడ్డు, బీటి రోడ్డు కూడా అబివృద్ధి నిర్మాణ పనులు ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు.

# ఉచిత బస్సుతో ఆటోలు వెలవెల

**-ఆటో వాలాల పరిస్థితి అగమ్యగోచరం**



**సరుబుజ్జిలి, ఆగస్టు 18(వార్త):** ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించడంతో ఆ ప్రభావం ఆటోలపై పడింది. ప్రయాణికులతో రద్దీగా ఉండే ఆటో స్టాండ్లు వెలవెలబోయాయి. స్త్రీ శక్తి పథకం ఆటోల యజమానులు, డ్రైవర్లను ఇరుకున పడేసింది. ఆటోలు అద్దెకు తీసుకుని తిప్పే వారికి కనీసం అద్దె చెల్లించడానికి కూడా కిరాయి రాని పరిస్థితి నెలకొంది. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో తమ పరిస్థితి దారుణంగా మారే ప్రమాదం ఉందని, ఆటో యూనియన్ నాయకులు శేఖర్ తెలిపారు ప్రభు త్వం తమ సమస్యను పరిష్కరించాలని ఆటో డ్రైవర్లు కోరుతున్నారు.

# కాశీబుగ్గ బస్టాప్‌కు బస్సులు వెళ్లేందుకు దారేది.?



**పలాస, ఆగస్టు 18(వార్త):** కాశీబుగ్గ పాత బస్టాండ్ లోకి బస్సులు వెళ్లడం కష్టతరంగా మారిందని ఆర్టీసీ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్గమధ్యంలో బైకులు, ఆటోలు, జీపులు అడ్డంగా నిలపడం, బస్టాండ్ లోపల చిన్న వ్యాపారులు దుకాణాలు పెట్టుకోవడం, బస్సులు నిలిపివేయడానికి స్థలం లేకపోవడం వంటి కారణాలతో డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ట్రాఫిక్ నియంత్రించేందుకు పోలీసులు తగు చర్యలు తీసుకుంటున్న, ద్విచక్ర వాహదారులు తమకేమీ పట్టని చందనంగా వ్యవహరిస్తూ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ద్విచక్ర వాహనాలపై పోలీసులు దృష్టి సారించవలసిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# బురద నీటిని ఎలా తాగేది!

**-సవరమర్రిపాడు గ్రామంలో**

**బురదమయంగా వస్తున్న తాగునీరు**





**మెళియాపుట్టి, ఆగస్టు 18(వార్త):** గతకొద్దిరోజులుగా గ్రామంలో ఉన్న కుళాయిల ద్వారా బురద మయంగా వస్తున్న నీటిని ఎలా త్రాగేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే మండలంలో గల మర్రిపాడు సి పంచాయతీ పరిధిలోనున్న సవర మర్రిపాడు గిరిజన గ్రామంలో గడిచిన కొన్ని రోజులుగా త్రాగునీరు బురదగా వస్తుందని గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. అయితే ఈ విషయాన్ని కార్యదర్శి తెలియజేసినట్లు వారు తెలిపారు.

గ్రామంలో బురద నీరు వస్తుందని తెలియపరచినప్పటికీ నేటికీని ఎటువంటి చర్యలు చేపట్టడం జరగలేదని గిరిజనులు తెలియజేస్తున్నారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్లో ఇటువంటి బురదతో కూడిన కలుషితమైన నీరు త్రాగుతూ ఉండటం వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలకు గురవుతామోనని పలువురు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

దీనిపై పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకుని వెళ్ళగా, బురదమయంగా నున్న నీటిని కాకుండా వేరే నీటి పథకానికి నూతన కరెంటు మీటర్ బిగించి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని వారికి తెలియపరచానని గడచిన రెండు దినాలుగా వర్షాలు పడుతున్నాయని మా పై అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఈ రహదారి మలుపు.. ప్రమాదాలకి పిలుపు

**జలుమూరు, ఆగస్టు 18 (వార్త):** చల్లవానిపేట జంక్షన్ నుంచి జలుమూరు వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో ఉన్న మలుపు ప్రమాదాలకు పిలుపుగా మారిందని పలు వురు ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు గతంలో అనేకసార్లు ఇదే ప్రాంతంలో మాదాలు జరిగి ప్రాణనష్టం కలిగాయని మరికొన్ని ప్రమాదాల్లో చాలామంది అంగ వైకల్యానికి బలయ్యారని ఈ ప్రాంత ప్రజలు తెలిపారు. పుణ్యక్షేత్రం శ్రీముఖలింగానికి వెళ్లే ప్రధాన రహదారి కనుక నిరంతరం రద్దీతో ఉండే ఈ రహదారి మలుపు వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని ఇక్కడ ఉన్నతా ధికారులు స్పీడ్ బ్రేకర్లు వేయించి లేదా ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పా టు చేయాలని పలువురు కోరారు.



# అధికారులు, ప్రజలు అప్రమత్తం

**జి.సిగడాం, ఆగస్టు 18(వార్త):** వర్షాలు కురిసే అవకాశము ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి పి.చంద్ర జీవక్ సూచించారు. జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో వివిధ శాఖల అదికారులలో వర్షాల ప్రభావం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వర్షాల వల్ల నష్టం వాటిల్లకుండా ముందస్తు అభివృద్ధి పురోగతిని అడిగి తెలుసుకున్నారు.మండలంలో ప్రమాదకర పరిస్థితులు లేనప్పటికీ చెరువులు, వాగులు,వంకలు ప్రజల ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా రోడ్డు మార్గాలను డైవర్ట్ చేయాలన్నారు.వర్షాలు కారణంగా గ్రామాల్లో ప్రమాదాలు సంభవిస్తే గ్రామ విర్వోలు, పంచాయితీ కార్యదర్శులు సహకారంతో ప్రజలు విషయాన్ని ఎంపీడీఒ జి.రామకృష్ణ,తాసిల్దార్ ఎం.సరిత తెలియజేయాలని పేర్కొన్నారు.శిథిల వ్యవస్థలో ఉన్న గృహాలు,పాఠశాలలు గుర్తించి అందులో ఉండే వారిని సురక్షత ప్రాంతాలకు తరలించాలన్నారు.డ్రైనేజీలను మరమ్మతు చేయాలని, వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా డ్యాంలు, చెరువుల స్థితిగతులను నిరంతరం పరిశీలించాలని, ముంపు ఉన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. కొన్ని ప్రాంతాల్లో వర్షాల వల్ల తెగిపోయిన రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలన్నారు.అధికారులు సెలవులో వెళ్లకుండా హెడ్ క్వార్టర్స్లోనే ఉంటూ వర్షాలతో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. డెంగీ, చికున్గున్యా, మలేరియా, వైరల్ ఫీవర్ ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ సుమ బిందు, ఏఈఒ సింహాద్రి లీలామోహన్, ఇరిగేషన్ అధికారులు, డీటీ నిర్మల, ఆర్ఐ ఆబోతుల రాధ, విర్వో భూపతి నర్సింగరావు, పొట్నూరు జగన్నాధరావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.





**ఇచ్ఛాపురం, ఆగస్టు 18(వార్త):** గత మూడు రోజులు గా కురుస్తున్న అధిక వర్షాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా డ్వామా పి డి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి .బి .సుధాకర్ రావు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు.తీర ప్రాంత ప్రజలు ను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. స్కూల్ లు అంగన్ వాడి కేంద్రాల్లో వసతి సౌకర్యం, భోజనాలు కోసం ఏర్పాట్లు చేయాలని అన్నారు. జుంగిల్ క్లీరెన్స్ చేయాలని రహదారి పై అంతరాయం లేకుండా చూడాలని జనరేటర్ సౌకర్యం లాంతర్లు, పరదాలు అందుబాటులో ఉండాలని రవాణా సౌకర్యం కి అనువుగా వాహనాలు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి ఏ పి డి శ్రీనివాస్ రెడ్డి, డెప్యూటీ తహసీల్దార్ శ్రీహరి, ఎంపీడీఓ రామారావు,అర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ విష్ణు మూర్తి, సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి లు పాల్గొన్నారు.

## నదీ పరీవాహక ప్రాంతాన్ని పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్

**జలుమూరు, ఆగస్టు 18(వార్త):** వాయుగుండం కారణంగా వంశధార నదీ పరివాహక ప్రాంతాల్ని స్పెషల్ ఆఫీసర్ జి.అరుంధతి దేవి, జలుమూరు మండల తహసీల్దార్ జే.రామారావు, ఆర్.ఐ కిరణ్, వీఆర్వో గోపి, రెవెన్యూ సిబ్బంది ముంపు ప్రాంతాల్ని ఈరోజు పర్యవేక్షించారు నదీ పరివాహ గ్రామాల ప్రజలు నది వైపు వెళ్ళకుండా నీరు పెరిగే అవకాశం ఉన్నందున వర్షాలు ఎక్కువ పడుతున్నందువలన తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.





## నివగాంలో ఆర్అండ్బీ రహదారి పరిశీలన

**కొత్తూరు, ఆగస్టు 18(వార్త):** కొత్తూరు మండల తహసీల్దార్ బాలకృష్ణ మండలంలోని నివగం గ్రామానికి వెళ్లే ఆర్అండ్బీ రహదారి దెబ్బతిన్న కారణంగా ఆ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి రావడంతో మండల తహసీల్దార్ కే.బాలకృష్ణ అధికారులు, సిబ్బందితో కలిసి రహదారి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో రాకపోకలు మరింత కష్టతరంగా మారుతున్నాయని, ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారులు రహదారి దుస్థితిని గమనించి, త్వరలోనే మరమ్మతు పనులు చేపట్టేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కూడా రహదారి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు.

# వర్షం పడితే నరకమే..!

-కొత్తూరు రెల్లి వీధిలో ఇబ్బందులు

-కొన్నేళ్లుగా పరిష్కారం కాని సమస్య

-ముప్పులో ప్రజల ఆరోగ్యం

- అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపణలు

**కొత్తూరు, ఆగస్టు 18(వార్త):** కొత్తూరు గ్రామంలో వర్షాకాలం వస్తే రెల్లి వీధి ప్రజలకు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. స్థానిక హడ్డుబంగి గెడ్డలో పూడికలు పేరుకుపోవడం వలన ఆ గెడ్డలోని వర్షపు నీరు సరిగ్గా ప్రవహించక వీధికి ఇళ్లకు చేరి ముంచెత్తు తోంది. దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటూ, ప్రాణాలపై భయాందోళన చెందుతున్నా రు. ఈ దుర్భితిలో విషసర్పాలు ఇళ్లలోకి ప్రవేశించ డం, పై నుంచి వస్తున్న వ్యర్థాలతో దుర్వాసన వ్యాపించడం వంటివి ఇప్పుడు తీవ్రమయ్యాయి.ఈ మురికి నీరు ఇళ్ళలోకి రావడంతో పలు రకాల అంటు వ్యాధులు, చికున్ గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు విస్తరిస్తున్నాయి.ఇప్పటికే ఈ ప్రాంతాన్ని రెడ్జోన్గా గుర్తించి, అనేకమంది ప్రజలు జ్వరాలతో బాధపడగా, కొందరు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానికులు చెబుతున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ రెల్లివీధి జల దిగ్భంధంలోనే ఉంది. అయినప్పటికీ ఒక అధికారి,గ్రామంలో ఉన్న ఏ నాయకుడు కూడా మమ్మల్ని పరామర్శించడానికి రాలేదు అని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల గ్రామస్తులు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను తక్షణం స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.







## ఆకట్టుకున్న కేజీబీవీ విద్యార్థినుల ముగ్గు

**జలుమూరు, ఆగస్టు 18(వార్త):** జలుమూరు కేజీబీవీలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అక్కడ చదువుతున్న బాలికలు వేసిన ముగ్గు పలు వురిని ఆకట్టుకుంది. అనేక ప్రాంతాల నుంచి వచ్చిన బాలికల తల్లిదండ్రులు ముగ్గును చూసి ఎంతో ఆనం దపడ్డారు. ఇక్కడ క్రమశిక్షణతో పాటు విద్యాభివృద్ధి క్రీడలు యోగ కార్యక్రమ నిర్వహిస్తూ ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారి మన్ననలను పొందుతున్నారు.

## ఎం.తొటూరులో కార్డెన్ సెర్చ్



**ఇచ్ఛాపురం, ఆగస్టు 18(వార్త):** మండపల్లి పంచాయతీ ఎం.తొటూరులో రూరల్ పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఎస్ఐ ఈ.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది సోదాలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని 14 వాహనాలను సీజ్ చేశారు.

## పడమర వైపు రోడ్డు అభివృద్ధి చేయండి

**ఇచ్ఛాపురం, ఆగస్టు 18(వార్త):** స్థానిక రైల్వే స్టేషన్లో పడమర వైపు రోడ్డు అభివృద్ధి చేయాలని డి అర్ యు సి సి సభ్యులు కట్టా సూర్య ప్రకాశ్ రావు కోరారు. మూడో నెంబర్ ప్లాట్ ఫారం అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో ఆక్రమణలు తొలగించి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు.

## నారీ శక్తిపై అవగాహన




**ఇచ్ఛాపురం, ఆగస్టు 18(వార్త):** నారీ శక్తి పై ఈదుపురం లో మహిళలు కు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, మహిళా రక్షణ, బాల్య వివాహాలు,గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి వివరించారు. 112 ,1098,1930 టోల్ ఫ్రీ నెంబర్ల పై రూరల్ ఎస్ ఐ ఈ శ్రీనివాసరావు అవగాహన కల్పించారు.అనంతరం మహిళలు తో ర్యాలీ నిర్వహించారు.

## వీఆర్వో గిరీష్కు ఘన సన్మానం

**కొత్తూరు, ఆగస్టు 18(వార్త):** రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు నుంచి "ఉత్తమ వీఆర్వో" అవార్డు అందుకున్న గిరీష్ కుమార్కి ఘనంగా సత్కరించారు. ప్రజలతో సమన్వయం సాధిస్తూ, శాసన సదుపాయాలను క్రమబద్ధంగా అమలు చేస్తూ, నిబద్ధతతో సేవలందించడం గిరీష్ కుమార్ విశేషతగా పేర్కొన్నారు. గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయన చూపిస్తున్న చొరవను స్థానికులు ప్రశంసించారు.కొత్తూరు తహసీల్దార్ కే.బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546